APTEL/2009/29308

స్నేహిత
# ఎక్స్‌ప్రెస్

నిజం దాగదు.. వార్త ఆగదు
తెలుగు దినపత్రిక

మంగళవారం 29-10- 2024

సంపుటి : 15 | సంచిక : 354 | ఎడిటర్: రాథోడ్ వినోద్ కుమార్ | పేజీలు : 4 | వెల : రూ. 4 https://expresstelugudaily.com expresstelugudaily

## రిటైర్‌మెంట్ కు కొన్ని రోజుల ముందు సుప్రీం సీజే ఆసక్తికర వ్యాఖ్యలు

- గణేశ్ పూజ కోసం ప్రధాని మోదీ తన నివాసానికి రావడంపై మాట్లాడిన చంద్రచూడ్



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** గత నెలలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నివాసంలో జరిగిన గణేశ్ పూజకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్వయంగా హాజరుకావడం తీవ్ర రాజకీయ దుమారాన్ని రేపిన విషయం తెలిసిందే. ఆ వివాదంపై రిటైర్‌మెంట్‌కు కొన్ని రోజుల ముందు జస్టిస్ చంద్రచూడ్ స్పందించారు. అలాంటి సమావేశాలలో న్యాయపరమైన విషయాలేవీ చర్చించబోమని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ వ్యవస్థలో చాలా పరిణతి ఉందని, ఇలాంటి సమావేశాల సమయంలో పెండింగ్ కేసుల గురించి రాజకీయ నేతలు ఎప్పుడూ అడగరని ఆయన పేర్కొన్నారు. "నేను గతంలో అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేశాను. కొత్త ప్రధాన న్యాయమూర్తిని నియమించాక సీఎం ఇంటికి వెళ్లేవారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి కూడా చీఫ్ జస్టిస్ ఇంటికి వెళ్లేవారు. సమావేశాల ఎజెండాను నిర్ణయించేవారు.

# హైడ్రా బ్లాక్‌మెయిల్ సంస్థ..

**రేవంత్ రెడ్డిపై హత్య కేసు నమోదు చేయాలి**
**కూకట్‌పల్లిలో బుచ్చమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్**
**నోటీసులు ఇవ్వకుండానే పేదల ఇళ్లు కూలగొడతారా? అని ఆగ్రహం**
**ప్రభుత్వమే అనుమతులిచ్చి... ఇప్పుడు కూలగొట్టడంపై కేటీఆర్ ఆగ్రహం**



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** సీఎం రేవంత్ రెడ్డి, హైడ్రాపై హత్య కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. హైడ్రా కూల్చివేతల భయంతో కూకట్‌పల్లిలో ప్రాణాలు కోల్పోయిన బుచ్చమ్మ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ... అర్థం పర్థం లేకుండా ఆనాలోచితంగా గుడ్డెద్దు చేలో పడినట్లు ఇష్టమొచ్చినట్లు కూకట్‌పల్లిలోని నల్ల చెరువు వద్ద కూల్చివేశారని మండిపడ్డారు. హైడ్రా అనే బ్లాక్‌మెయిల్ సంస్థను పేదల మీదకు ఉసిగొల్పి.. నోటీసులు ఇవ్వకుండానే మీ ఇళ్లు కూలగొడతామంటూ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం భయానక వాతావరణం సృష్టించిందని ఆరోపించారు. పిల్లలు పుస్తకాలను తీసుకుంటామంటే కూడా తీసుకోనివ్వకుండా పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ధ్వజమెత్తారు. ఎక్కడ తన ఇల్లు కూలగొడతారేమోనని ఆందోళనతో బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. బుచ్చమ్మ కుటుంబాన్ని చూస్తే బాధేస్తోందన్నారు. బుచ్చమ్మ కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ప్రభుత్వమే అనుమతులు ఇచ్చి... పన్నులు కట్టించుకొని... ఇప్పుడు అదే ప్రభుత్వం కూలగొడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైడ్రా కారణంగానే బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకుందన్నారు. ఇది ఆత్మహత్య కాదని, హైడ్రా అనే సంస్థతో రేవంత్ రెడ్డి చేయించిన హత్య అన్నారు. రేవంత్ ప్రభుత్వం దిక్కుమాలిన చర్యలతో పేదలు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేదశ్రీ అనే పాప ఏడుస్తూ పుస్తకాలు తీసుకుంటానంటే కూడా తీసుకోనీయకుండా ఇల్లు కూల్చారని విమర్శించారు. ఇంత అమానవీయంగా ప్రవర్తించడం దారుణమన్నారు. అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇళ్లు కడతామని... ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని చెప్పారని, కానీ ఇప్పటి వరకు ఒక్క ఇల్లు కట్టింది లేదు... పేదల ఇళ్లను మాత్రం కూల్చేశారని ఆరోపించారు. హైదరాబాద్‌లోనే కాదు గ్రామీణ ప్రాంతాల్లో కూడా రేవంత్ రెడ్డి అరాచకం గురించి చర్చించుకుంటున్నారని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి, ఆయన కేబినెట్ మంత్రులు ఏం చేస్తున్నారో ప్రజలంతా చూస్తున్నారని వ్యాఖ్యానించారు. హైడ్రా పేరుతో బ్లాక్ మెయిల్ దందా చేస్తున్నారా? అని నిలదీశారు. నీ మంత్రులది, నీ తమ్ముళ్లదీ ఇదే దందానా? బిల్డర్లను బెదిరించి చందాలు తీసుకోవడానికే ఈ ప్రభుత్వం ఉందా? గరీబోళ్ళ ఇళ్లు కూలగొట్టి హైడ్రా పేరుతో దందా చేస్తున్నారా? అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో ఈరోజు అరాచక ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. గరీబోళ్ల పొట్ట కొట్టే ప్రభుత్వ చర్యలపై తాము పోరాడుతామన్నారు. హైదరాబాద్ ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగ బట్టిందన్నారు. కచ్చితంగా ఈ ప్రభుత్వం మీద మనమంతా తిరగబడాలని పిలుపునిచ్చారు.

## జూబ్లిహిల్స్‌లో రేవంత్ రెడ్డి నివాసం వద్ద భద్రతలో మార్పు

**బెటాలియన్ పోలీసుల ఆందోళన నేపథ్యంలో మార్పు**
**సీఎం ఇంటి వద్ద బెటాలియన్ పోలీసులను తప్పించిన సీఎం సెక్యూరిటీ వింగ్**
**వారి స్థానంలో ఆర్మ్ డ్ రిజర్వ్ సిబ్బందితో భద్రత**



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నివాసం వద్ద భద్రతలో మార్పులు చేశారు. తెలంగాణలో కొన్ని రోజులుగా బెటాలియన్ పోలీసులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఇంటి వద్ద బెటాలియన్ పోలీసులను తప్పించారు. ముఖ్యమంత్రి నివాసం వద్ద బందోబస్తులో బెటాలియన్ పోలీస్ సిబ్బంది కూడా ఉంది. అయితే, సీఎం సెక్యూరిటీ వింగ్ తాజాగా వారిని తప్పించింది. వారి స్థానంలో ఆర్మ్ డ్ రిజర్వ్ సిబ్బందితో భద్రతను కల్పించింది. ముఖ్య మంత్రి ఇంటికి మూడు వైపులా ఉన్న 22 మంది టీజీఎస్‌పీ సిబ్బందిని సీఎం సెక్యూరిటీ వింగ్ మార్చింది. వారి స్థానంలో ఆర్మ్ డ్ రిజర్వ్ సిబ్బందికి సీఎం భద్రతా విధులు అప్పగించింది.



## ఈ పరిశ్రమ ఏర్పాటుతో రతన్ టాటా ఆత్మ సంతోషిస్తుంది: ప్రధాని మోదీ

**దేశ రక్షణ రంగంలో నేడు కీలక ఘట్టం**
**ఇకపై దేశీయంగానే సైనిక రవాణా విమానాల తయారీ**
**ఎయిర్ బస్ సహకారంతో పరిశ్రమ ఏర్పాటు చేసిన టాటా సన్స్**

**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** గత కొన్ని సంవత్సరాలుగా భారత్ స్వావలంబన కోసం శ్రమిస్తోంది. ముఖ్యంగా, రక్షణ రంగంలో ఇతర దేశాలపై ఆధారపడడాన్ని గణనీయంగా తగ్గించాలన్న కృషితో, ఆయుధాలు, రక్షణ రంగ పరికరాలను దేశీయంగా తయారుచేయడంపై దృష్టి సారించింది. ఈ క్రమంలో దేశ రక్షణ రంగ ఉత్పాదన పరిశ్రమలో నేడు కీలక ఘట్టం చోటుచేసుకుంది. గుజరాత్ లోని వడోదరలో మిలిటరీ రవాణా విమానాల ఉత్పత్తి పరిశ్రమ ప్రారంభమైంది. స్పెయిన్ ప్రధానమంత్రి పెడ్రో శాంచెజ్ తో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ ఈ పరిశ్రమను ప్రారంభించారు. ఈ మిలిటరీ కార్గో విమానాల పరిశ్రమను ఎయిర్ బస్ సంస్థ సహకారంతో టాటా సన్స్ సంస్థ నెలకొల్పింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, రతన్ టాటా ఉంటే ఈ కార్యక్రమం చూసి ఎంతో సంతోషించేవారని, ఈ పరిశ్రమ ఏర్పాటుతో రతన్ టాటా ఆత్మ సంతోషిస్తుందని వ్యాఖ్యానించారు. ఈ పరిశ్రమంతో మేకిన్ ఇండియా, మేక్ ఫర్ ద వరల్డ్ కార్యాచరణ మరింత దృఢతరం అవుతుందని పేర్కొన్నారు. ఇక్కడ తయారైన సైనిక రవాణా విమానాలను విదేశాలకు ఎగుమతి చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో పౌర విమానాలను కూడా భారత్ లోనే తయారుచేస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. భారత్ లో రక్షణ రంగ తయారీ వ్యవస్థ సరికొత్త శిఖరాలకు చేరుతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ పరిశ్రమ భారత్–స్పెయిన్ సంబంధాలను బలోపేతం చేస్తుందని, భారత్–స్పెయిన్ భాగస్వామ్యం సరికొత్త దిశగా ముందుకు వెళుతోందని మోదీ అన్నారు. టాటా సన్స్ చైర్మన్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ, రెండేళ్లలో తొలి విమానాన్ని సైన్యానికి అందిస్తామని వెల్లడించారు.

## సెట్విన్ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది

**రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**





**హైదరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ సంస్థను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా అధునాతన వసతులతో రూపొందించిన సంస్థ చైర్మన్ కార్యాలయాన్ని చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డితో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్బంగా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు,వాటి పురోగతి ఇతర అంశాలను చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి,మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాల్ రావు కలిసి సమీక్షించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ,ట్రాన్స్ పోర్ట్,ట్రేడింగ్ ద్వారా ఆదాయాన్ని సమకూర్చే విధంగా తన వంతు సహకారం తప్ప ఉంటుందని అన్నారు. నిరుద్యోగ యువతి యువకుల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వరంగ సంస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. జంట నగరాల్లోని నిరుద్యోగులకు శిక్షణ అందించి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో 1978సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నా రెడ్డి,ఒక మంచి ఆశయంతో సెట్విన్ సంస్థను స్థాపించడం జరిగిందని అన్నారు. ఎంతో గొప్ప ఆశయంతో ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి,ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా జంట నగరాలతో పాటు సెట్విన్ మినీ బస్సు సర్వీసులను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించే కార్యక్రమానికి తన శాఖ పరంగా అన్ని విధాలుగా సహకారం ఉంటుందని అన్నారు. ఎలక్ట్రిక్ ఈ ఆటో సేవలను సెట్విన్ ద్వారా అందించడంతో పాటు మహిళకు ఉపాధి అవకాశాలను కల్పనకు సహకరిస్తానని అన్నారు. సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ కేవలం జంట నగరాలకే పరిమితం కాకుండా తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు విస్తరింపచేసే సందర్భంలో త్వరలోనే జహీరాబాద్,జడ్చర్ల, హుస్నాబాద్, నల్గొండ,మహబూబ్ నగర్ ప్రాంతాలలో సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించబోతున్నాం. రాబోయే రెండు సంవత్సరాలలో 50 శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసే లక్ష్యంగా ముందుకు సాగుతామని,ప్రతి ఏటా కనీసం 25 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ అందించి వారికి ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో మేము పని చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో సెట్విన్ అకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు,మేనేజర్ అబ్దుల్ మొయిజ్,సెట్విన్ సిబ్బంది పాల్గొన్నారు.

## తమిళ హీరో విజయ్ కి కంగ్రాట్స్ చెప్పిన పవన్ కల్యాణ్

**సోషల్ మీడియాలో స్పందించిన ఏపీ డిప్యూటీ సీఎం**



**హైదరాబాద్, స్నేహిత ఎక్స్‌ప్రెస్:** తమిళ స్టార్ హీరో విజయ్ నిన్న రాజకీయ సమరశంఖం పూరించిన సంగతి తెలిసిందే. గత ఫిబ్రవరిలో తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగమ్ (టీవీకే)ను ప్రకటించిన విజయ్... నిన్న విల్లుపురం జిల్లా విక్రవండిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొని తన రాజకీయ పంథాను చాటారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడులో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని చెప్పారు. బీజేపీతో సిద్ధాంతపరంగా విభేదిస్తామని, డీఎంకేను రాజకీయ ప్రత్యర్థిగా భావిస్తామని తమ పార్టీ వైఖరిని స్పష్టం చేశారు. తమకు మద్దతు ఇచ్చే పార్టీలతో కలిసి నడుస్తామని చెబుతూ, పొత్తులకు తాము వ్యతిరేకం కాదన్న సంకేతాలను పంపించారు. ఈ నేపథ్యంలో, విజయ్ రాజకీయ ప్రస్థానంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. "సాధువులు, సిద్ధులకు నెలవైన తమిళనాడులో తన రాజకీయ ప్రస్థానానికి శ్రీకారం చుట్టిన శ్రీ విజయ్ గారికి నా హృదయపూర్వక శుభాభినందనలు" అంటూ విషెస్ తెలియజేశారు. గతంలో పవన్ కల్యాణ్ సైతం ఇదే రీతిలో సినీ రంగం నుంచి వచ్చి పార్టీ పెట్టి, ప్రస్తుతం ఏపీ కూటమి ప్రభుత్వంలో కీలక వ్యక్తిగా ఎదిగారు. అయితే, తమిళనాడు రాజకీయాలు విలక్షణమైనవి. కమల్ హాసన్ స్థాపించిన ఎంఎన్ఎం పార్టీ ఎన్నోఏళ్లుగా తమిళ రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఎలాంటి ప్రభావం చూపలేకపోతోంది. కనీసం ఉనికిని కూడా చాటుకోలేకపోతోంది. ఈ నేపథ్యంలో, విజయ్ రాజకీయ ప్రస్థానం ఎలా సాగుతుందన్నది ఆసక్తి కలిగిస్తోంది.

విలేకరులు కావలెను
స్నేహిత ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
expresstelugudaily.com
Contacts
తెలంగాణ
95500 21491

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో
ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రికలో పలు విభాగాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన స్టేట్ బ్యూరో, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మండల రిపోర్టర్లు, యాడ్స్ ఏజెంట్స్ వెంటనే కావలెను. ఆసక్తి.. అనుభవం గల వారు సంప్రదించగలరు..

స్నేహిత ఎక్స్‌ప్రెస్ తెలుగు దినపత్రిక
Follow: expresstelugudaily
మంగళవారం ; హైదరాబాద్
29.10.2024
expresstelugudaily.com

# సాగునీటితో ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుంది





■ రైతుల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సాగునీటితో ఈ ప్రాంతం సస్యశ్యామలమవుతుందని, రైతు యొక్క సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ అన్నారు.సోమవారం మనుర్ మండల పరిధిలోని బొరంచ గ్రామంలో ఎత్తిపోతల పథకం రూ.430.50 లక్షలతో ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఈ ప్రాంతంలో వెనుకబడి ప్రాంతం కావడంతో ఇక్కడ ప్రాంతానికి సాగునీటితో రైతులు పంటలు పండించుకుంటారు అన్నారు. రేగోడు మనూరు మండలంలో ప్రాంత ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు.ఆరు మాసాల్లో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మంజీరా నదిపై సమీపంలో నిర్మించిన బోరంచ ఎత్తిపోతల పథకం ఫీల్డ్ కమిటీ ప్రారంభించడం సంతోషం విషయం అన్నారు.ఈ ప్రాంతానికి 2900 ఎకరాలు సాగునీరు అందుతుందన్నారు. 250 లక్షలతో నిర్ణయించిన ఫీల్డ్ మెయిన్ గ్రావిటీ ద్వారా రేగోడ్ మండలంలోని చౌటూపల్లి మారుపల్లి,కొత్తపల్లి గ్రామాల్లో చెరువులను నిందడం ద్వారా సుమారు 500 ఎకరాలు నీరు అందిస్తుంది అన్నారు.అనంతరం పంప్ హౌస్ను పరిశీలించారు. రెండు ఫీల్డ్ మెయిన్ గ్రావియుల ద్వారా 3400 ఎకరాలకు సాగునీరు అందించి ప్రాంతం సత్యశాలమవుతుందన్నారు. ఇక్కడ పొలాల్లో తగినంత నీరు అందించడం స్థానిక రైతులకు పంటలు పండే అవకాశం ఉందన్నారు.ఈ ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల ప్రజలకు అభివృద్ధికి ప్రాజెక్టు పడుతుందని ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఎత్తిపోతల పథకం ద్వారా ఆదాయం కూడా పెరుగుతుంది అన్నారు. అమ్మవారిని ముందుగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బోరాంచ గ్రామంలోని సంగమేశ్వర ఆలయం వద్ద ఉన్న నల్ల పోచమ్మ ఎత్తిపోతల పథకం వద్ద ఫీల్డ్ గ్రావిటీ మెయిన్స్ శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు



సురేష్ కుమార్ శేట్కర్ , నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,మరియు గ్రామ పెద్దలు మంత్రి గారికి బోరాంచ గ్రామ చుట్టూ పక్కన గ్రామలకు కేంద్రంగా ఉంటూది మరియు నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయనికి వచ్చే భక్తులకు మరియు గ్రామానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేయాలని, సంఘమేశ్వర ఆలయం వద్ద స్నానాల ఘాట్ నీ ఏర్పాటు చేయాలని మంత్రికి కోరడంతో మంత్రి కూడా సానుకూలంగా స్పందించి తప్పకుండా మంజూరు చేస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వారితోపాటు భోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మరియు పట్లోళ్ల లోకేష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు నారాయణఖే నియోజకవర్గ వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు బోరంచ గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## 8,9న నిర్వహించే కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ శోద్ (విద్యార్థి సంపూర్ణ అభివృద్ధి మరియు మానవతా విలువలు) ఆధ్వర్యంలో జేఎన్టీయూ హైదరాబాద్ లో నిర్వహించనున్న కార్యశాలను పరిశోధన విద్యార్థుల కోసం భారతదేశంలో పరిశోధనలు మరియు ఆవిష్కరణలు అనే అంశంపై నవంబర్ 8,9 నిర్వహించే కార్యక్రమాన్ని పరిశోధన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సోమవారం ప్రొఫెసర్ యాదగిరి రావు సూచించారు.. పరిశోధనలలో లోతైన అధ్యయనం జరగాలని,నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఏ విధంగా వినియోగించుకోవాలి,సమాజంలో బాధ్యతాయుతమైన అంశాల పైన పరిశోధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమానికి ఐసిఎస్ఆర్,యుజిసి,జేఎన్టీయూ, సంయుక్తంగా నిర్వహిస్తున్నాయని షోద్ ప్రతినిధి గౌతమ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, డాక్టర్,తెలంగాణ యూనివర్సిటీ పబ్లికేషన్స్ డైరెక్టర్ సత్యనారాయణ,డాక్టర్ టి.ప్రతిజ్ఞ, డాక్టర్ ఎస్.నారాయణగుప్త,శోద్ ప్రతినిధి బృందం పాల్గొన్నారు.

## కంగ్టిలో కుక్కల నివారణ కై చర్యల తీసుకోండి



■ జిల్లా కలెక్టర్ కి వినతి చేసిన కెవిపిఎస్ మండల అధ్యక్షుడు హెచ్.దాస్

■ సానుకూలంగా స్పందించిన కలెక్టర్

**కంగ్టి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంతో పాటు తడ్కల్ తదితర గ్రామాలలో చిన్న పెద్ద తేడాలేకుండా కుక్కలు మూకుమ్మడిగా దాడి చేసి కరవడం జరిగిన సంఘటనలు జరిగాయి.ఇటీవల కంగ్టి గ్రామంలో కంతి సుదర్శన్ అనే వ్యక్తి పైన దాడి చేశాయి గత మూడు రోజుల క్రితం మహేశ్వరి అనే అమ్మాయి పాఠశాల నుండి ఇంటికి వెళుతున్న సమయంలో సుమారు ఐదు కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. తక్షణమే అక్కడున్నవారు గమనించి కుక్కలకు తరిమి కొట్టడంతో పెద్ద ప్రమాదం తప్పింది అదేవిధంగా చాప్ట కే గ్రామంలో చిన్న పాపకి కుక్కలు మరి ఇంట్లో దూరి పాప చెంప పై కాటు వేశాయి వరుసగా ఇలాంటి కుక్క దాడులకు భయపడి ప్రజలు ఇండ్ల లోనుండి బయటికి రావాలంటేనే జంకుతున్నారు. భయాందోళనతో బయటికి వస్తున్నారు.ఈ విషయంలో పలుమార్లు మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది.మండల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరిగింది అని తెలిపారు.కావున కుక్కల మరియు పందుల బెడదా నుండి ప్రజల ప్రాణాలను కాపాడాలని కలెక్టర్ కి కోరారు.పందులు ఇంటి చుట్టూ ముట్టు పరిసరాలలో తిరుగుతూ అపరిశుభ్రంగా చేయడం వల్ల దోమలు చేరడం దోమల వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు.కాబట్టి కుక్కలు మరియు పందుల ను తక్షణమే నివారణకు చర్య తీసుకొని మండల ప్రజలకు కుక్కల నుండి ప్రాణాలను పందుల నుండి ఆరోగ్యంను కాపాడాలని కలెక్టర్ కి కేవీపీఎస్ కంగ్టి మండల శాఖ తరపున అధ్యక్షుడు మోహన్ దాస్ వినతి చేశారు.ఈ విషయంలో కలెక్టర్ సానుకూలంగా స్పందించి గ్రామ సభ నిర్వహించి కుక్కలు మరియు పందుల నివారణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది అని తెలిపారు.



## ఐకెపి ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏపీ డి.రవీందర్

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఐకెపి ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఏపీ డి రవీందర్ సిరికొండ మండల కేంద్రంతో పాటు పెద్ద వాల్గోట్, పోతునూర్,గడ్కోల్,కొండాపూర్ గ్రామాలలో ఐకెపి ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం ఏపీ డి.రవీందర్ మరియు డిపిఎం సాయిలు ప్రారంభించారు.అనంతరం ఏపీ డి రవీందర్ మాట్లాడుతూ.. మహిళా సెంటర్ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం,రైతులు అందరూ, ప్రభుత్వం ఇస్తున్న సన్న రకం వడ్లకు కింటాలుకు 500 రూపాయలు ఇస్తుంది అని అలాగే అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వడ్లను ఆరబెట్టి తీసుకురావాలని ప్రతి గింజ ఐకెపి సెంటర్ ద్వారా తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం కిరణ్ కుమార్,మండల వ్యవసాయ అధికారి నర్సయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి,జిల్లా నాయకులు గొల్ల ఎర్రన్న, రామచందర్,వీడీసీ కమిటీ అధ్యక్షుడు గోరువంతుల జలంధర్,ఉపాధ్యక్షుడు బోయిడి రాజలింగం,కిసాన్ కేత్ అధ్యక్షుడు గాదరి నర్సారెడ్డి,ఓబీసీ అధ్యక్షుడు నర్సింగ్ రావు, దేగం సాయిలు, వడ్ల రాజేశ్వర్, బాలయ్య, ఐకెపి మండల అధ్యక్షురాలు కొండ గోదావరి, సీసీలు నర్సయ్య,సత్యానంద్, వివోలు,రామ్ చందర్,చేపూరి స్వరూప, సునీత,తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్ర సాంకేతికతకు గణితమే మూలాధారం

**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** డిచ్ పల్లి తెలంగాణ విశ్వ విద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ మరియు తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్, మరియు టెక్నాలజీ (టీజీసిఓఎస్ టి) సంయుక్తంగా తెలంగాణ విశ్వవిద్యాలయంలో జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఇంపాక్ట్ అఫ్ మ్యాథమెటిక్స్ ఆన్ ఆల్ఫా జనరేషన్ అనే అంశంపై సెమినార్ నిర్వహించారు.ఈ సెమినార్ లో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ విశ్వవిద్యాలయ వైస్ -ఛాన్సలర్ ఆచార్య టి.యాదగిరిరావు మాట్లాడుతూ..ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త రామానుజాచార్యుల ఆవిష్కరణలు ఈ ప్రపంచానికి అద్భుత ప్రగతిని అందించాయన్నారు.గణిత శాస్త్రం నూతన ఆవిష్కరణలో కీలక పాత్ర పోషిస్తూ సమాజంలో అన్ని శాస్త్రాలను ప్రభావితం చేస్తుందన్నారు.గణిత శాస్త్ర భావనలు ప్రధానంగా శాస్త్ర సాంకేతిక మరియు ప్రసార రంగాన్ని బలోపేతం చేసి సమాజ పురోభివృద్ధికి దారి చూపి నాయన్నారు.సెమినార్లో కీలక ఉపన్యాసకులుగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్టార్ ఆచార్య మల్లారెడ్డి హాజరై ఆల్ఫా జనరేషన్లో గణిత శాస్త్రం అనువర్తనీయం గురించి,ట్రాఫిక్ వెయిటింగ్ టైంను తగ్గించే క్యూయింగ్ థియరీని,సెల్ ఫోన్,ల్యాప్టాప్,కంప్యూటర్ల లో గణితశాస్త్రం యొక్క ప్రాధాన్యతను వివరించారు.ఈ సెమినార్లో సుమారు 200 మంది విద్యార్థులు పాల్గొని పలు రకాల పోటీలను



నిర్వహించినారు.పోస్టర్ ప్రజెంటేషన్లో,క్విజ్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అతిథులు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ, మ్యాథమెటిక్స్ హెడ్ డిపార్ట్మెంట్, సైన్స్ డీన్,కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్ ఆరతి,టీజీ కాస్ట్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్- డా. వాసం చంద్రశేఖర్, గణిత శాస్త్ర విభాగం ఆచార్యులు డాక్టర్ బి.శ్రీనివాస్ , పద్మ,చంద్రశేఖర్,వివిధ అఫ్లియేటెడ్ కళాశాల మ్యాథమెటిక్స్ ఆచార్యులు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## మాల ఆత్మగౌరవ సభ విజయవంతం

■ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్



**చౌడాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** వికారాబాద్ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు బి.వెంకటేష్ మాట్లాడుతూ..నిన్న తేది 27.10.2024 నాడు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా,నాగర్ కర్నూల్ లో జరిగిన మాలల ఆత్మ గౌరవ భారీ బహిరంగ సభను విజయవంతం చేసినందుకు వికారాబాద్, కొడంగల్, తాండూర్, పరిగి, నియోజకవర్గల పరిధిలో ఉన్న ఉద్యోగస్తులు అన్నీ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, అన్నీ మండలాల నుంచి మరియు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు అని తెలపడం జరిగింది.అన్ని విధాలుగా సహకరించిన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదిన వేడుకలు

- కూసుమంచిలో రక్తదానం సూపర్ సక్సెస్
- కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా మంత్రి పుట్టినరోజు వేడుకలు
- వందమందికి పైగా నాయకులు,యువకులు రక్తదానం
- కేక్ కటింగ్ చేసిన మంత్రి వ్యక్తిగత సహాయకులు దయాకర్ రెడ్డి







**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** రాష్ట్ర రెవెన్యూ, గృహ,సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా మంత్రి వ్యక్తిగత సహాయకులు తుంబురు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ బీంరెడ్డి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో మెగా రక్తదాన శిబిరం,కేక్ కటింగ్ ఏర్పాటు చేయగా సూపర్ సక్సెస్ అయ్యాయి.ముందుగా పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు సంధర్భంగా రక్తదానం ఏర్పాటు చేయగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానం చేశారు.ఈ రక్తదానం కార్యక్రమాన్ని తుంబురు దయాకర్ రెడ్డి ప్రారంభించారు. మండల వ్యాప్తంగా వందమందికి పైగా రక్తదానం చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు.తంబూరి దయాకర్ రెడ్డి,10 కేజిల భారీ కేక్ కట్ చేసి నాయకులకు కేక్ పెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పొంగులేటి శీనన్న జన్మదినోత్సవం ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్న శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రక్తదాన శిబిరాలు,అన్నదాన కార్యక్రమాలు, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా శీనన్న జన్మదిన వేడుకలు ఒక పండుగ వాతావరణం సంతరించుకుందన్నారు. జిల్లా అభివృద్ధికి శీనన్న చేస్తున్న కృషిని కొనియాడారు.అనేక విప్లవాత్మక నిర్ణయాలతో పేద, బడుగు, బలహీన వర్గాలు ఆనందోత్సవాల్లో ఉన్నాయని తెలిపారు. పొంగులేటి శీనన్న చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ఆదర్శంగా తీసుకొని నేడు శీనన్న జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు చేస్తున్న సేవ రక్తదాన శిబిరాలను అభినందనీయమని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మట్టె గురవయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి,నాయకులు జొన్నలగడ్డ రవికుమార్,బజ్జూరి వెంకట్ రెడ్డి,జూకూరి గోపాల్ రావు,పెంద్ర అంజయ్య,మాదాసు ఉపేందర్, సుధాకర్ రెడ్డి, ఇంటూరి పుల్లయ్య,సూర్యనారాయణ రెడ్డి, రమేష్ రెడ్డి,జీవన్ రెడ్డి, ఖలీమ్,రామసహాయం వెంకట్ రెడ్డి, బాలకృష్ణా రెడ్డి,ఇందూర్తి వెంకట్ రెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, మొక్క ఉపేందర్, చాట్ల పరుశు రామ్, మహిపాల్, బెల్లంకొండ శరత్,బానోతు రవికుమార్,జర్పుల శ్రీనివాస్, నాగయ్య,వడ్తియా సెట్రామ్ నాయక్,బాసు నాయక్, మంచా నాయక్, బొంగా నాయక్, సైదా నాయక్,బీష్మాచారి, సత్యనారాయణ,వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పొంగులేటి జన్మదిన కానుకగా ఆంబోతు ను చిలక బత్తిని రామారావు ఎద్దు వితరణ

**కూసుమంచి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మండలంలోని నేలపట్ల గ్రామంలో పాలేరు ఎమ్మెల్యే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,జన్మదిన సందర్భంగా నేలపట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిలక బత్తిని రామారావు ఆంబోతు ఎద్దుని కానుకగా నేలపట్ల గ్రామానికి సోమవారం నాడు గ్రామ రైతులకు అందించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు రామారావు ఔదార్యాన్ని మెచ్చుకొని అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామంలో ఆంబోతు ఎద్దు ను మేళ తాళాలతో బొడ్రాయి సెంటర్ నుండి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. పలువురు రైతులు ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పెండింగ్ డిఎ పిఆర్సి ఇవ్వాలి

- ఎమ్మార్వో కు వినతి పత్రం సమర్పించిన ఉద్యోగస్తులు



**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఉద్యోగ,ఉపాధ్యాయులకు పెండింగ్ డీఎలు, పిఆర్ సీ,ఈ కుబేర్ లో ఉన్న పెండింగ్ బిల్లులు అన్ని వెంటనే విడుదల చేయాలనీ 4 దశల ఉద్యమ కార్యాచరణలో భాగంగా నారాయణ ఖేడ్ మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ భాస్కర్,కి వినతి పత్రం అందజేసిన తపస్ బృందం సభ్యులు.ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు,మల్లికార్జున్,వినయ్ కుమార్,చంద్ర శేఖర్, చంద్రకాంత్,గంగారామ్,రాజయ్య, రవీందర్,జగదీశ్వర్, రతన్ సింగ్,దశరథం,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## 2010 -11 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**సిరికొండ,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తూంపల్లి పదవ తరగతి 2010 -11 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం. సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామంలో సోమవారం పూర్వపు విద్యార్థుల కలయిక అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని పంచి క్రమశిక్షణ అలవర్చి జీవితాన్ని ముందుకు నడిపించే జ్ఞానాన్ని ప్రసాదించిన ఉపాధ్యాయులందరినీ ఆహ్వానించారు.అనంతరం ఒకరికొకరు అలై బలై తీసుకొని గత 14 సంవత్సరాల జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. ఒక్కొక్కరుగా పరిచయం చేసుకుని వారి బాగోగులు తెలియజేశారు. 2010 11 వ తరగతి విద్యార్థి అయిన హెల్పింగ్ హార్ట్ ఫౌండేషన్ చైర్మన్ అయినాల శ్రీకాంత్ చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి గర్వంగా ఉందని అభినందించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. తమ ద్వారా విద్యను అభ్యసించి జీవితంలో గొప్పగా స్థిరపడడమే ఉపాధ్యాయునికి విద్యార్థులు ఇచ్చే గౌరవమని అలనాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు.అనంతరం రుచికరమైన విందులో పాల్గొన్నారు.

## కాసాని వీరేశంను కలిసిన ఆత్మకూరు (ఎం )నేతాజీ యువజన మండలిసభ్యులు



**కుత్బుల్లాపూర్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన కాసాని వీరేష్ ముదిరాజును నేతాజీ యువజన మండలి సభ్యులు హైదరాబాదులోని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది.అధ్యక్షులు ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సత్కరించడం జరిగింది.ఎన్.వైఎం ఆధ్వర్యంలో నిర్వహించే కబడ్డీ క్రీడలకు,క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వీరేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.వైఎం మాజీ అధ్యక్షులు చెరుకు శ్రీనివాస్ గౌడ్, దొంతర బోయిన భాస్కర్,సభ్యులు ఎలగందుల మహేష్,పలారం బండి మధు,మాటూరి గణేష్,యాస సుభాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తూము రజినీకాంత్ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా బండి రమేష్

**కూకట్ పల్లి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మూసాపేటకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తూము రజినీకాంత్ జన్మదిన వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి కార్యక్రమానికి కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి శాలువా కప్పి రజనీకాంత్ ను ఆశీర్వదించారు.పార్టీలో ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.





## వేలకు రాని ఉపాధ్యాయులు పట్టించుకోని అధికారులు




**నారాయణఖేడ్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మ కంగా నిరుపేదల కోసం ప్రభుత్వ పాఠశాల కొనసాగుతుంటే ఉపాధ్యాయులు మాత్రం సమయానికి హాజరు కాలేకపోతున్నారు.వివరాల్లోకెళ్తే మున్సిపల్ పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల మాత్రం సమయానికి హాజరు కావడం లేదు.ప్రభుత్వం ప్రవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాల కొనసాగాలని లక్ష్యంతో ఉన్న ఉపాధ్యాయులు మాత్రం సమయానికి రాకపోవడంతో విద్యార్థులకు తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. మరియు విద్యార్థులకు శారీరకంగా ఎదగాలంటే పోషకాహారం, పౌష్టికాహారం మెనూ ప్రకారం భోజనం పెట్టాలి.ప్రభుత్వ పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం సరిగా జరపడం లేదని తల్లిదండ్రులు తెలుపుతున్నారు. సమయానికి రాని ఉపాధ్యాయులకు ప్రభుత్వ పెద్దలు పట్టించుకోని నిరుపేద విద్యార్థులకు న్యాయం చేసే విధంగా కృషి చేయగలరని విద్యార్థులకు యొక్క తల్లిదండ్రులు కోరుతున్నారు.

## శ్రీ సాయి నాగేంద్రాలయంలో శ్రీ ధన్వంతరి స్వామి వారి విగ్రహ ప్రతిష్ట

**కూకట్ పల్లి,స్నేహిత ఎక్స్ ప్రెస్:** బాలానగర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ శ్రీ సాయి నాగేంద్రాలయములో శ్రీ ధన్వంతరి స్వామీ వారి విగ్రహ ప్రతిష్ట మరియు స్వామీ వారి సామూహిక కళ్యాణం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,మరియు బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అంబటి సునీల్,దేవాలయ నిర్మాణం మరియు విగ్రహ దాత పి.త్రికోటేశ్వర రావు తోపాటు నాయకులు మందడి సుధాకర్ రెడ్డి,బొట్టు విష్ణు,దేవులపల్లి కృష్ణామూర్తి, వెంకటేశ్వర్లు,రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్,బాజని నాగేందర్ గౌడ్,ప్రేమ్ కుమార్,యం.సుధాకర్ మరియు భక్తులు పాల్గొన్నారు.



## రాష్ట్ర మంత్రిని కలిసిన ఉత్సాహ కమిటీ చైర్మన్ నీల్య నాయక్





**హైదరాబాద్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సెక్రటేరియట్ లో తెలంగాణ పర్యాటక మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు,జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిని కలసి శ్రీ సేవాలాల్ మహారాజ్ గుడి నిర్మాణనికి 2 ఎకరాల భూమి కేటాయించాలని రెవెన్యూ శాఖ మంత్రితో మాట్లాడి ఇప్పించాలని ఉత్సాహ కమిటీ చైర్మన్ నీల్య నాయక్ కోరారు. నూతన ఉత్సవ కమిటీ,ఎల్. హెచ్.పిఎస్ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే నవాబ్ పేట మండల కేంద్రంలో లంబాడీల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ నూతన గుడి నిర్మాణంలో లంబాడీలు అందరూ భాగస్వామ్యం కావాలని సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు వద్యావత్ నీల్యా నాయక్ పిలుపునిచ్చారు.జడ్చర్ల నియోజకవర్గం శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి, నవాబుపేట కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి దుష్యంత్ రెడ్డి,లు పూర్తి సహకారం ఉంటుందని,రాబోయే రెండు సంవత్సరాలలో నూతన గుడి నిర్మాణం పూర్తి చేయడానికి సహకరిస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఉత్సవ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డికి కలిసి గుడి నిర్మాణం కోసం సహకరించాలని కోరినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో లంబాడి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు సంతోష్ నాయక్, ప్రధాన కార్యదర్శి విస్లావత్ మంగ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేస్తాం





- శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్

**మోమిన్ పేట్,స్నేహిత ఎక్స్ ప్రెస్:** మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రంలోని నంది వాగు ప్రాజెక్టులో చేప పిల్లలను విడుదల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసి చెరువులో చేప పిల్లలను వదిలారు అనంతరం మండలంలోని మత్స్యశాఖ మత్స్యకారులతో మాట్లాడుతూ..రాష్ట్రంలో మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. గతంలో ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం హామీలు అమలు చేసే దిశగా చర్యలు చేపట్టిందన్నారు రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులు డిసెంబర్ 9 వరకు మాఫీ పూర్తి చేస్తామని అన్నారు. ఆడపడుచులకు త్వరలోనే 2500 గృహలక్ష్మి పథకము అమలు చేస్తామన్నారు.వికారాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్,మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీధర్, వైస్ చైర్మన్ నర్సింలు,మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి,తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, లక్ష్మి,మత్స్యకారుల జిల్లా అధికారి వెంకటయ్య,ఎఫ్డిఓ సౌజన్య, మండల పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్ డి.ఎస్.పి సత్యనారాయణ రెడ్డి,సీఐ నవీన్ కుమార్ ఎస్ఐ అరవింద్,ఎంపీడీఓ విజయ లక్ష్మి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,మత్స్య శాఖ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధుల సహకారం అవసరం

- కేవీకే నిర్మాణాలు వేగవంతం
- త్వరలోనే అందుబాటులోకి మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియంలు
- తిరుపతి జిల్లా ఎన్డీఏ ముఖ్య నాయకుల సమావేశంలో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు



**తిరుపతి బ్యూరో,స్నేహిత ఎక్స్ ప్రెస్:** క్రీడారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చాలా స్పష్టంగా ఉందని, రానున్న రోజుల్లో ఏపీని క్రీడాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ క్రీడాప్రాధికార సంస్థ(శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు.తిరుపతి జిల్లా ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకుల సమావేశంలో సోమవారం ఆయన ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి రెవెన్యూ,స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.అలాగే జిల్లా ఇంచార్జి మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టాక తొలి సమావేశం కావడంతో జిల్లాలోని ప్రజాప్రతినిధులందరూ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాప్ ఛైర్మన్ గారు మాట్లాడుతూ..ఏపీలో 2014 నుంచి 2019 మధ్యలో చేపట్టిన క్రీడా వికాస కేంద్రాలు, ఇండోర్ అవుట్‌డోర్,మల్టీపర్పస్ స్టేడియంల నిర్మాణాలు 90శాతం పూర్తయ్యాయన్నారు. కానీ ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం వల్ల ఆ పనులన్నీ పెండింగ్‌లో ఉన్నాయన్నారు.మళ్లీ అధికారంలోనికి వచ్చిన కూటమి ప్రభుత్వంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ క్రీడారంగంపై దృష్టి సారించారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న కేవీకేలు,ఇండోర్ అవుట్‌డోర్, మల్టీపర్పస్ స్టేడియంల పనులను వేగవంతం చేసి సత్వరమే వాటిని క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకున్నామన్నారు. వీటివల్ల కుగ్రామాల్లోని పేదక్రీడాకారులకు మేలు జరుగుతుం దన్నారు.అలాగే 2027లో రాజధాని అమరావతిలో నేషనల్ గేమ్స్ నిర్వహించాలనే దృఢ సంకల్పంతో సీఎం శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఉన్నారని, దానికోసం ప్రత్యేక ప్రణాళికలను రూపొందిస్తున్నారన్నారు.అలాగే తిరుపతి జిల్లాకు చెందిన తనకు శాప్ ఛైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారని,తిరుపతి జిల్లా వాసిగా ఈ జిల్లాలో నిలిచిపోయిన కేవీకేలు, స్టేడియంల నిర్మాణాలను పూర్తి చేయడంలో ప్రజాప్రతినిధులందరి సహకారం అవసరమని కోరారు.ముఖ్యంగా తిరుపతి జిల్లా ఇంఛార్జి మంత్రిగా ఉన్న సత్యప్రసాద్ గారు కూడా సహకరిస్తే తిరుపతి జిల్లాలో క్రీడారంగం అభివృద్ధి పనులను పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

## రహస్యమొక్కటే రక్త సంబంధం..!

ఎప్పుడైనా ఏదైనా
పట్టరాని కోపంతో
ఆపుకోలేని ఆవేశంతో

నరంలేని నాలుకేదో
పరుష పదజాలంతో
పరులపై విరుచుకుపడితే..!

చెళ్ళుమనేవి...చెంపలు
గిర్రున తిరిగేది...కళ్ళు
రాలేది...పదహారు పళ్ళు

పడేది...వీపుమీద వాతలు
వొణకేది...కాళ్ళు చేతులు
విరిగేది...ఒంట్లో ఎముకలు
కారేది...కంట్లో కన్నీరు..!

కానీ కదిలే గుండెకు
కనిపించని మనసుకు
ఏదైనా చిన్న గాయమైనా
విలపించేది...కళ్ళురెండు

ఎర్రగా కందిపోయేది...ముఖం
ఆ కన్నీటి ధారల్ని
తుడిచేది...ఆ చల్లనిచేతులే..!

చూశారా మిత్రులారా..!
ఒక చిన్న నాలుక
చేసిన ఒక చిన్న తప్పుకు

శరీరంలోని ఎన్ని అవయవాలు
ఎంతో నరకాన్ని అనుభవించాయో...
అదే అదే అవయవాల అనుబంధం.!

ఔను తీర్చలేని అప్పులు
ఘోరమైన తప్పులు
చేసేది...ఇంటి పెద్ద ఆపై

కురిసేది...కష్టాల నిప్పులవాన
కుటుంబ సభ్యులపైన...ఇక్కడ
రహస్యం ఒక్కటే రక్త సంబంధం..!



రచన
"కవి రత్న"
"సహస్ర కవి భూషణ్"
**పోలయ్య కూకట్లపల్లి**
అత్తాపూర్ హైదరాబాద్...
901107845020

## బొడ్డు బాబురావుకి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తి జాతీయ పురస్కారం



**పాలేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం పైన%శీ%పల్లి గ్రామానికి చెందిన బొడ్డు బాబురావుకి సర్దార్ వల్లభాయ్ పటేల్ 169 జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ చిక్కడపల్లిలో త్యాగరాయ గాన సభ నందు హెూప్ స్వచ్ఛంద సేవా సమితి మరియు సింధు ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ అండ్ చైర్మన్ దైద వెంకన్న,ప్రధాన కార్యదర్శి దైద అనిత ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తి జాతీయ పురస్కారం -24 భారత వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి వారసురాలు శాంతాబాయి మరియు నవయుగ కవి గుర్రం జాషువా వారసురాలు అమృతపూడి రేవతి చేతుల మీదుగా అందుకున్నారు. బొడ్డు బాబురావును హెూప్ స్వచ్ఛంద సేవాసమితి మరియు సింధు ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ దైద వెంకన్న, ప్రధాన కార్యదర్శి దైద అనిత, కోశాధికారి పి.ప్రవీణ్,సంయుక్త కార్యదర్శి పి.అశోక్ రాణి, సలహాదారులు అమీర్ ఖాన్ పలువురు శాలువాతో సన్మానించారు. బొడ్డు బాబురావు మాట్లాడుతూ గతంలో సామాజిక సేవ అందించినందుకు గాను,డాక్టర్ రంజాన్ బాబు మరియు స్వర్ణలతాదేవి ఫౌండేషన్, గుంటూరు వారు ఉత్తమ సామాజిక సేవ అవార్డును అందజేశారని, మరియు స్వేచ్ఛ ఉమెన్స్ ఆర్గనైజేషన్ హుజూర్నగర్ వారు ఉత్తమ విద్యా సేవా అవార్డును అందజేశారని తెలియజేశారు. ఇప్పుడు అనేక మంది పేద విద్యార్థిని విద్యార్థులను హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్,సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్,బీసీ వెల్ఫేర్, కస్తూరిబా,నవోదయ,సైనిక్ స్కూల్స్ నందు చేర్పించడమే కాక కరోనా సమయంలో బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ, పేద వృద్ధులకు దుప్పట్లు పంపిణీ, ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ,కుటుంబ నియంత్రణ,హెచ్ఐవి,ప్లాస్టిక్ నివారణ, మొక్కల పెంపకం పై అవగాహన కల్పిస్తున్నందుకు గాను ఈ పురస్కారం అందుకోవటం చాలా సంతోషంగా ఉందని బొడ్డు బాబురావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ సలహా మండల సభ్యుడు,తెలంగాణ రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షులు డాక్టర్ నాలేశ్వరం,హంస ఫౌండేషన్ చైర్మన్ చెరుకు లక్ష్మి, ప్రముఖ సరస్వతి ఉపాసకులు దైవాజ్ఞ పద్మ, మిమిక్రీ ఆర్టిస్టు రాపర్తి వెంకటేశ్వర్లు, రంగారెడ్డి జిల్లా శ్రీ సరస్వతి శిశు మందిర్ ప్రధాన చార్యులు ఏనుగు మమతారెడ్డి,నేలకొండపల్లి, గౌతమ బుద్ధ ఫౌండర్ అండ్ చైర్మన్ కట్టెకోల వెంకటేశ్వరరావు గౌడ్, జడ్చర్ల ఉమెన్ డెవలప్మెంట్ సొసైటీ ఫౌండర్ జెల్లా బాలమణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ ఆకుల గజేంద్రప్రసాద్ మనవరాలు ఆకుల హేమలతమ్మ జన్మదిన వేడుకలు

**పలమనేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పలమనేరు నియోజకవర్గంలో డాక్టర్ ఆకుల గజేంద్ర ప్రసాద్ అంటే తెలియని వారు ఉండరు.సేవా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు చేయడంలో ఆయనకి సాటి లేరు అనే విధంగా ముందుకు వెళ్తున్నారు ఇదే క్రమంలో భాగంగా ఈరోజు ఆయన ముద్దుల మనవరాలు ఆకుల హేమలతమ్మ మూడవ జన్మదిన వేడుకలు తన సొంత గ్రామమైన ముసలమడుగు లో కుటుంబ సమేతంగా శ్రేయోభిలాషుల కలయికతో తన అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఆకుల గజేంద్రప్రసాద్ భార్య కీర్తిశేషులు ఆకుల హేమలతమ్మ మరణించిన తర్వాత ఆమెకు గుర్తుగా నిర్మించిన లతమ్మ గార్డెన్ నందు ఈ పుట్టినరోజు కార్యక్రమాన్ని నిర్వహించారు.సాక్షాత్తు ఆకుల హేమలతమ్మ తమ మధ్య ఉంది. అనే భావన తెప్పించి జన్మించిన తన మనవరాలు పుట్టినరోజు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించి తనపై ఉన్న ప్రేమను మరో మారు ఆకుల గజేంద్ర ప్రసాద్ కుటుంబం నిరూపించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గజేంద్రప్రసాద్ శ్రేయోభిలాషులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాయకత్వ లక్షణాలపై అవగాహన సదస్సు....!

- కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

**వాజేడు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** పేరూరు గ్రామంలో ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నాయకత్వ లక్షణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ముఖ్య అతిథులుగా ప్రధానోపా ధ్యాయులు వి నారాయణ పాల్గొని, విద్యార్థులకు సూచనలు కల్పించారు. చదువుని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు.అలాగే విద్యతోపాటు క్రమశిక్షణ,పెద్దలను గురువులను గౌరవించాలని, పార్లమెంట్ లో ఉన్న పదవుల ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాపేడ్ స్వచ్ఛంద సంస్థ వాజేడు మండలం కోఆర్డినేటర్ జి.కామేష్, వెంకటాపురం మండలం కోఆర్డినేటర్ జి.హనుమంతు, యానిమేటర్స్ కే.ప్రసాద్,సిహెచ్ భాస్కర్, రమాదేవి,పి.స్వరూప పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## నవంబర్ 8 నుండి 15 వరకు ప్రజా సమస్యలపై జరిగే క్యాంపెయిన్ జయప్రదం చేయండి




- సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు పిలుపు

**పలమనేరు,స్నేహిత ఎక్స్ ప్రెస్:** సిపిఎం చిత్తూరు జిల్లా 14వ మహాసభలు చిత్తూరు నగరంలో భారీ స్థాయిలో విజయవంతమయ్యాయని సోమవారం పలమనేరులో విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడారు.ఈ మహాసభల్లో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది.రెండవ సారి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ..మహాసభల్లో గత మూడు సంవత్సరాల కాలంలో జరిగిన పోరాటాలను సమీక్ష చేసి భవిష్యత్ కార్యాచరణ నిర్ణయం చేయడం జరిగింది.జిల్లాలో ప్రధానంగా రైతులు సమస్యల పైన కార్మికుల సమస్యల పైన మహిళలపై దాడులకు వ్యతిరేకంగా,దళితులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా అనేక రకాల పోరాటాలు నిర్ణయించడం జరిగింది. పలమనేరు ప్రాంతంలో కూడా దళితులపై దాడులు భూకబ్జాలు జరిగినప్పుడు పోరాటాలు చేయడం జరిగిందన్నారు .ప్రభుత్వం తీసుకొచ్చిన రెవెన్యూ సమస్యలు కోసం గ్రామ సర్వే వాటిని సమగ్రంగా నిర్వహించాలని మహాసభ డిమాండ్ చేసింది అన్నారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలపై వేస్తున్న బారాలకు వ్యతిరేకంగా రైతాంగ వ్యతిరేక కార్యక్రమాల పై నవంబర్ 8 నుండి 15 వరకు ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు జిల్లాలో విస్తృతంగా క్యాంపియన్ చేయబోతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.జిల్లాలో అధికార యంత్రాంగం పేదల భూములకు సరైన రికార్డులు ఇచ్చి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న అనేక రకాల సమస్యలపై తీర్మానాలు చేసి భవిష్యత్తు పోరాటానికి పదును పెడుతున్నామని భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. అధికార యంత్రాంగం కూడా ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు గిరిధర్ గుప్తా, ఓబులురాజు, భువనేశ్వరి పాల్గొన్నారు.

### మహాసభల్లో నూతన కమిటీ ఎన్నిక..

జిల్లా కార్యదర్శిగా వాడ గంగరాజు జిల్లా కమిటీ సభ్యులకు కె.సురేంద్రన్,ఓబుల్ రాజు,గిరిధర్ గుప్తా,షకీలా,భువనేశ్వరి లు ఎన్నికయ్యారు.